# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో
అన్ని జిల్లలు, నియోజకవర్గాలు,
మండలాల వారీగా
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను.
అనుభవం, ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 24 ఆగస్టు 2025 - ఆదివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:04
సూర్యాస్తమయం - సా. 6:32
తిథి - పాడ్యమి ఉ. 11:51 వరకు
తరువాత విదియ
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - పూర్వ ఫల్గుని(పుబ్బ) రా. 2:03ం వరకు
తరువాత ఉత్తర ఫల్గుని(ఉత్తర)
యోగం - శివ మ. 12:25 వరకు
కరణం - బవ ఉ. 11:51 వరకు, బవ ఉ. 11:51 వరకు
వర్జ్యం - ఉ. 9:17 నుండి ఉ. 10:58 వరకు
దుర్ముహూర్తం - సా. 4:52 నుండి సా. 5:42 వరకు
రాహుకాలం - సా. 4:58 నుండి సా. 6:32 వరకు
యమగండం - మ. 12:18 నుండి మ. 1:51 వరకు
గుళికాకాలం - మ. 3:25 నుండి సా. 4:58 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:28 నుండి తె. 5:16 వరకు
అమృత ఘడియలు - రా. 7:21 నుండి రా. 9:02 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:53 నుండి మ. 12:43 వరకు


సంపుటి: 2 సంచిక: 341 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, ఆగస్టు 24 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# యూరియా కోసం రైతుల అగచాట్లు

**క్యూలైన్లలో పడుతున్న తిప్పలు**

**పాలమూరులో సొమ్మసిల్లిన రైతు**



**హైదరాబాద్,ఆగస్ట్23 టుడే తెలంగాణ :** దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడు కునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాసున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు.

మిగతాది 2లో...

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్23 టుడే తెలంగాణ :** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...





2లో

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**-తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల




**హైదరాబాద్,ఆగస్ట్23**

రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

**న్యూఢిల్లీ,ఆగస్ట్23** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.



మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**బెంగళూరు,ఆగస్టు 23**

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అంది ంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేద ని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజి తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)

అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు.

# యూరియా కోసం రైతుల అగచాట్లు

(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది.

TO DAY TELANGANA News Channel టుడే తెలంగాణ

# మహిళలు స్వయం సహాయక సంఘాల రుణాలతో వ్యాపారాలు చేసి ఎదగాలి

## కమిషనర్ హన్మంతరెడ్డి




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొందిన రుణాలను సమర్థవంతంగా వినియోగించి వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ సిఏచ్. హన్మంతరెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక సద్దుల చెరువు వద్ద ఘనంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను ఆయన ప్రారంభించారు.ఫుడ్ ఫెస్టివల్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ రకాల తినుబండారాలు, స్వీట్లు, స్నాక్స్ మరియు సంప్రదాయ వంటకాలను సిద్ధం చేసి ప్రదర్శించారు. స్టాళ్లను సందర్శించిన కమిషనర్ మహిళల ప్రతిభను ప్రశంసించారు. మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వ్యాపార నైపుణ్యాలు పెంచుకొని, భవిష్యత్తులో చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిని పెంచుకోవచ్చని ఆయన సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న రుణాలను కేవలం వినియోగం కోసం కాకుండా, వ్యాపారారంభాలకు ఉపయోగిస్తేనే మహిళల ఆర్థిక స్థితి బలపడుతుందన్నారు. కుటుంబం, సమాజం రెండూ అభివృద్ధి దిశగా సాగుతాయని పేర్కొన్నారు. మహిళలు ధైర్యం, పట్టుదలతో ముందుకు వస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని కమిషనర్ హన్మంతరెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మెప్మా, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మహిళలకు వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, అకౌంటింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్ ద్వారా మహిళలు సిద్ధం చేసిన పదార్థాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం, వారిలో నమ్మకం పెరగడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య,వార్డ్ అధికారి ప్రణీత, టీఎంసీ శ్వేత, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకం

## ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం






**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో నిత్యం రద్దీగా ఉండే 60 ఫీట్ రోడ్లు లో ప్రమాదాల నియంత్రణ కొరకు 6 ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ...60 ఫీట్ రోడ్లో ఎక్కువగా కళాశాలలు స్కూలు ఉన్నాయని, ఈ రహదారిపై ప్రమాదాలను నియంత్రించేందుకు, సురక్షిత ప్రయాణ భరోసాను కల్పించేందుకు స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురై, ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్న వాస్తవాన్ని ప్రతి వాహనదారుడు గుర్తించాలని ఎస్సై కోరారు.

# సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకొని వారితో పాటు భోజనం





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహమును శ్రీయుత జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల ప్రకారము ప్రత్యేక అధికారి సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీ సిహెచ్ హన్మంత రెడ్డి గారు పరిశీలించి వివిధ సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకొని వారితో పాటు భోజనం చేసినారు వార్డన్ వాణిజ్యోష్న తదితరులు పాల్గొన్నారు

## చివ్వెంల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన

# సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**- నేరాలకు ప్పడితే కటిన చర్యలు తప్పవు**

**- నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యంతో పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది.**




**టుడే తెలంగాణ న్యూస్ చివ్వెంల**

మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకోసం పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పని చేయాలి అని సిబ్బందిని ఎస్పి గారు ఆదేశించారు.పోలీసు స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ కె. నరసింహా ఐపీఎస్ గారు ఈ రోజు చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు.. ప్రసన్న కుమార్, రాజశేఖర్, మహేశ్వర్, సిబ్బంది ఎస్పిగారికి స్వాగతం తెలిపినారు. పోలీసు సిబ్బంది కవాతు, పోలీసు పరికరాలు తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విధుల నిర్వహణపై సూచనలు అందించారు. పోలీసు స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు అందించే పోలీసు సేవలు, నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైపరిత్యాలు సమయంలో పోలీసు కేసుల పురోగతి, సీసీ కెమెరాల అమలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, “ప్రజల భద్రత, శాంతి భద్రతల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాం, విధులు పట్ల ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా పనిచేయాలి. ఫిర్యాదులపై వేగంగా స్పందించి, న్యాయం అందించడంలో పారదర్శకంగా పని చేయాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగిస్తూ, నైతిక విలువలతో కూడిన సేవను ప్రజలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఇన్స్పెక్టర్ హరిబాబు యాకూబ్, అంజన్ రెడ్డి, సందీప్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థినిలకు సూచించారు







**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థినిలకు సూచించారు. శనివారం ఆయన సూర్యాపేట పట్టణం లోని మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నంభోజనం చేశారు.కలెక్టర్ విద్యార్థినీలతో భోజనం చేస్తూ చదువు ,ఇతర అంశాలపై అభిప్రాయాలు, తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినిలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని? ప్రశ్నించారు. అవినీతి రహిత సమాజాన్ని రూపొందించేందుకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని, డాక్టర్,టీచర్,సిఏ ఇండియన్ ఫారెస్ట్ అధికారి,జూనియర్ లెక్చరర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్ కు విద్యార్థినిలు తెలిపారు. కలెక్టర్ విద్యార్థినిలకు కెరియర్ పై దిశా నిర్దేశం చేస్తూ.... ఒకసారి జీవితంలో ఏమి అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదని, అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ గమ్యాన్ని చేరేంతవరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో డిమాండ్ ఏ రంగంలో ఉందో తెలుసుకోని, అనుభవం ఉన్న వారి సలహా తీసుకోని , నైపుణ్యాల ను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు.ఐటీ, మెడికల్, సివిల్ సర్వీసెస్, గ్రూప్స్,టీచర్ బిజినెస్, సి ఏ,వంటి ఏ రంగాల్లో ఇష్టమో, ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు.వాటిని చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని,జీవితంలో విజయం సాధించడానికి పట్టుదల, సహనం, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు. 5వ తరగతి నుండి డిగ్రీ వరకు 852 మంది విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారని,డిగ్రీ విద్యార్థినిలకు ప్రత్యేకంగా కళాశాల కొరకు సూర్యాపేట పట్టణం విద్యా నగర్ మెట్రో హాస్పిటల్ వెనుక భాగం లో భవనమును ఏర్పాటు చేశామని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆ భవనం పరిశీలించి మంచిగా పెయింట్స్ వేయాలని,తరగతి గదులలో లైటింగ్స్, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, బాత్ రూమ్ లు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లోర్ లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బి సి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్ సి ఒ స్వప్న, డి సి ఒ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# పోలీస్ సైబర్ వారియర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం






**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

పోలీస్ స్టేషన్ ల నందు పోలీస్ సైబర్ వారియర్స్ గా పని చేస్తున్న పోలీసు సిబ్బందికి ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ మోసాల నియంత్రణ, సైబర్ మోసం కేసుల్లో నగదు స్వాధీనం బాధితులకు అందజేత అంశాల పై జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ అధ్వర్యంలో ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు హాజరై సూచనలు అందించారు. సైబర్ నేరాల దర్యాప్తులో అవగాహన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ శిక్షణ లక్ష్యం అన్నారు. సైబర్ నేరాల వల్ల సమజ్లో పెరుగుతున్న ప్రమాదాన్ని వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తు పద్ధతులు, డిజిటల్ ఫోరెన్సిక్ మరియు ఆధారాల సంరక్షణ, ఆన్‌లైన్ మోసాల గుర్తింపు మరియు నివారణ, బ్యాంక్ ల నగదు స్వాధీనం, బాధితులకు అందించు విధానాలు మరియు నివేదిక ప్రక్రియలు గురించి తెలియపరచండి. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై మరింత ప్రభావవంతంగా స్పందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. బాధితుల పట్ల సాదరంగా స్పందించాలి వారు పిర్యాదు చేసే స్థితిలో లేకపోతే పిర్యాదు ఆన్లైన్ నందు నమోదు చేసి పిర్యాదు రాసి ఇవ్వాలని సైబర్ వారియర్స్ కు ఎస్పి సూచించారు.

సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఫైల్స్ ను, ఫోన్ కు వచ్చే సందేశాలను అనుసరించవద్దు, అపరి చితులు వ్యక్తిగత బ్యాంక్ ఖాతా వివరాలు, గుర్తింపు వివరాలు తెలపవద్దు. బహుమతులు వచ్చాయి అంటే డబ్బు చెల్లించవద్దు అన్నారు. సైబర్ మోసానికి గుగైతే 1930 కి పిర్యాదు చేయాలి. పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ బాధితులకు సహాయసహకారాలు అందిస్తారు అన్నారు.ఈ కార్యక్రమం నందు సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,.సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులు అరెస్టు

**టుడే తెలంగాణ న్యూస్ చివ్వెంల మండలం**

2025 ఆగస్టు 22వ తేదీ మధ్యాహ్నం సుమారు 01:00 గంటల సమయంలో, చివ్వెంల మండలం కుడకుడ గ్రామ శివారులోని మధురా వైన్స్ వద్ద, అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మయ్య, వయసు 40 సంవత్సరాలు, వృత్తి: కూలీ పై నలుగురు వ్యక్తులు కర్రలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన జరిగింది.

ఈ మేరకు చివ్వెంల పోలీస్ స్టేషన్ లో క్రైం.నెంబర్ 243/2025, సెక్షన్లు 115(2), 117(2), 326(2), 307 r/w 34 BNS% చట్టం ప్రకారం SI V.MAHESHWAR% కేసు నమోదు చేయబడింది.




**నిందితుల వివరాలు:**

1. దండుగుల శేఖర్, తండ్రి: సీతారాములు, వయసు: 28 సం., వృత్తి: కూలీ, కుడకుడ గ్రామం.
2. పల్లపు గోపి, తండ్రి: వెంకులు, వయసు: 25 సం., వృత్తి: కూలీ, సుందరయ్యనగర్, సూర్యాపేట.
3. పల్లపు రాము, తండ్రి: లింగయ్య, వయసు: 20 సం., వృత్తి: కూలీ, టేకుమట్ల గ్రామం.
4. పసుపుల చంటి, తండ్రి: మల్లయ్య, వయసు: 20 సం., వృత్తి: కూలీ, రాయినిగూడెం గ్రామం.

**నేరానికి కారణం:**

నిందితుడు దండుగుల శేఖర్ (A1) దండుగుల లక్ష్మయ్య భార్య వెంకటమ్మతో అక్రమ సంబంధం పెట్టుకోవడం వలన పూర్వం గొడవలు జరగడం.నిందితుడు పల్లపు గోపి (A2) కు రాయి పనుల వివాదంలో దండుగుల లక్ష్మయ్యతో గొడవలు జరగడం.ఈ ద్వేష భావనలతో నిందితులు నలుగురూ కలిసి దండుగుల లక్ష్మయ్యను హత్య చేయాలని పథకం వేసినారు.

**సంఘటన వివరాలు:** 2025 ఆగస్టు 22న నిందితులు పథకం ప్రకారం దండుగుల లక్ష్మయ్యను చివ్వెంలకు పిలిచి, కర్రలతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించారు. బాధితుడు అక్కడి నుంచి తప్పించుకుని పారిపోవడంతో నిందితులు కారులో వెంబడించారు. మధురా వైన్స్ వద్ద అతనిపై దాడి చేయాలని యత్నించినా, అక్కడ ప్రజలు ఎక్కువగా ఉండడంతో విఫలమై కర్రలను అక్కడే వదిలేసి AP 07 BQ 1789 నెంబర్ గల స్విఫ్ట్ కారులో పారిపోయారు.

**అరెస్టులు - స్వాధీనం:** 2025 ఆగస్టు 23 ఉదయం, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. రాజశేఖర్ గారి ఆద్వర్యంలో చివ్వెంల పోలీసులు సుందరయ్య నగర్, సూర్యాపేట టౌన్లో నలుగురు నిందితులను పట్టుకున్నారు.

**పంచుల సమక్షంలో స్వాధీనం:**

నేరంలో వాడిన మారుతి సుజుకీ స్విఫ్ట్ కారు (AP 07 BQ1789). నిందితుల మొబైల్ ఫోన్లు

**తదుపరి చర్యలు:** నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో రిమాండ్ కు పంపించారు అని DSP V. ప్రసన్న కుమార్ గారు తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో ci రాజశేఖర్ ,si v మహేశ్వర్ మరియు CHIVVEMLA సిబ్బంది పాల్గొన్నారు

# స్పీకర్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**జోగులాంబ గద్వాల:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీసులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పుకొచ్చారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగుటు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి



బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీసుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడ తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరా యింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తామ ు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు

**హైదరాబాద్:** రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా యూరియా సమస్య హాట్ టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. మరో పక్క రాష్ట్ర బీజేపీ నేతలు అలాంటిదేమీ లేదని కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు. యూరియాను ఎప్పటికప్పుడు సరఫరా కేంద్రాలకు తరలించేలా



అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య ఏర్పడిన పోటీతో యూరియా రవాణా నిలిచిపోవడంతో.. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు మంత్రి తుమ్మల. రామగుండం యూరియా ఫ్యాక్టరీతోనూ మంత్రి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. శనివారం రామగుండం ఫ్యాక్టరీ ఎండీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి ప్రారంభం అయితే యూరియా సమస్య కొంతైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది.

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి డిప్యూటీ సీఎంకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్:** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు ఆత్మహత్యలే శరణ్యంసిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి



ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలతో పెరిగిన భారంకుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సీఈఎస్ఎస్‌పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నదని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. తక్షణ చర్యలు అవసరంనేత కార్మికులను ఆదు కోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సి డీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్:** సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారని, వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు. రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. దేశ



రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయామని సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని మంత్రి తన బాధను వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే.. సుధాకర్ రెడ్డి మరణం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దేశ రాజకీయాలలో ఆయనది చెరగని ముద్ర అని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయతీ ఆయన సొంతమని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూనే అందరితో కలిసి పనిచేసిన అజాతశత్రువు సుధాకర్ రెడ్డి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు

# పీఎస్ ఎదుట సహస్ర తల్లి ప్రశ్నల వర్షం

**హైదరాబాద్ :** క్రికెట్ బ్యాట్‌ను దొంగిలించేందుకు వచ్చి సహస్రను చంపేసినట్లు పదో తరగతి బాలుడు అంగీకరించినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. సహస్ర హత్య కేసు విషయాలను ఇవాళ సైబరాబాద్ సీపీ మీడియాకు వెల్లడించారు. సహస్ర తమ్ముడి బ్యాట్ బాగుందని, దాన్ని ఎలాగైనా దొంగిలించాని పదో తరగతి బాలుడు ప్లాన్ చేసుకున్నారు. దీంతో ఓ ప్రణాళిక ప్రకారం.. ఈ నెల 18న సహస్ర పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో లోపలికి ప్రవేశించాడు. ఆ సమయంలో సహస్ర టీవీ చూస్తోంది. ఇక కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను తీసుకెళ్లేందుకు టెన్త్ విద్యార్థి మెల్లిగా అక్కడికి వెళ్లాడు. కానీ బ్యాట్ తీసుకెళ్తున్నట్లు శబ్దం రావడంతో.. అతన్ని సహస్ర గమనించి గట్టిగా కేకలు వేసింది. అతని చొక్కా పట్టుకుని నిలదీయగా.. వెంటనే బాలికను బెడ్రూమ్‌లోకి తోసేసి కత్తితో పొడిచి చంపాడు. ఇక ఏమీ తెలియనట్లు ఇంట్లో నుంచి బయటకు వచ్చి.. దొంగచాటుగా తన ఇంటికి వెళ్లాడు. అక్కడ తండ్రి, సోదరీమణుల కంటపడకుండా మెల్లిగా బాత్రూమ్‌లోకి వెళ్లి స్నానం చేసినట్లు నటించి రక్తపు మరకలతో కూడిన బట్టలను వాషింగ్ మెషీన్‌లో వేసినట్లు పోలీసులు తెలిపారు. ఇక సహస్రను హత్య చేసిన రోజే అతని తల్లికి అనుమానం



వచ్చింది. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి.' అని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాం తానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. ఇలా ఉంటే, సహస్ర తండ్రి కృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. 'క్రికెట్ బ్యాట్ కోసం కాదు, ఇంట్లోని డబ్బు కోసమే బాలుడు వచ్చాడు. అదే రోజు అడిగితే తనకేమీ తెలియదని చెప్పాడు. రెండో రోజు, మూడో రోజు కూడా అడిగితే.. నువ్వే నన్ను పట్టించేటట్టు ఉన్నావని నిందితుడు తల్లిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. హత్య చేసిన తర్వాత కత్తి బయటపడేసి, టీషర్ట్ కప్పుకుని లోపలికి వెళ్లాడని, అనంతరం బాత్రూమ్‌లో స్నానం చేసి ఆ బట్టలు వాషింగ్ మిషన్‌లో వేసినట్లు వివరించారు. అయితే రెండు నెలల క్రితం నిందితుడి వద్ద ఓ మొబైల్ కనిపించిందని, ఎక్కడిది అని తల్లి అడిగితే సమాధానం చెప్పలేదని ఆమె పోలీసులకు తెలిపినట్లు పేర్కొన్నారు. నిందితుడు సరిగ్గా పాఠశాలకు వెళ్లేవాడు కాదని, ఇంట్లోనే ఉంటూ నిత్యం ఓటీటీ క్రైమ్ సినిమాలు చూసేవాడని పేర్కొన్నారు. ఇక ఈ నెల 18వ తేదీన ఉదయం 11.30 గంటలకు కుందేల్ కూడా చనిపోయిందని, ఆ స్టోరీ కూడా నిందితుడు వివరించాడన్నారు. సహస్ర ఇంటికి నిందితుడు పలుమార్లు వెళ్లాడని, డోర్ లాక్ చేయరన్న విషయం తెలిసే ఆ రోజు దొంగతనానికి వెళ్లాడని పోలీసుల విచారణలో తేలింది.

# హైదరాబాద్‌లో మరో ట్యాంక్ బండ్ - పర్యాటక ప్రాంతంగా మారనున్న నల్లచెరువు

**హైదరాబాద్:** కూకట్‌పల్లిలోని చెరువు విస్తీర్ణం రెవెన్యూ రికార్డుల ప్రకారం 28 ఎకరాలు. కానీ మొత్తం ఆక్రమణదారుల కబ్జాలకు గురైంది. దాదాపు 12 ఎకరాలు ఆక్రమించి షెడ్లు, ఇతర నిర్మాణాలు చెరువులోనే చేశారు. మిగిలిన ప్రాంతంలో చెత్త, నిర్మాణ వ్యర్థాలను వేసి మొత్తం అస్తవ్యస్థంగా మార్చేశారు. దీంతో వర్షం వస్తే చాలు వరద వెళ్లేందుకు




మార్గం లేక చెరువుకు పైన ఉన్న బస్తీలు మునిగేవి. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు నానా తిప్పలు పడేవారు. ఇంత జరుగుతున్నా, కారణాలు తెలిసినా కానీ చెరువు ఆక్రమణల జోలికి మాత్రం ఎవ్వరూ వెళ్లలేదు. ఇది ఏడాది క్రితం మాట. బోటు షికారు కోసం ఏర్పాట్లు : ప్రస్తుతం ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. చెరువు విస్తీర్ణాన్ని సుమారు 28 ఎకరాలకు తీసుకువచ్చారు. చెరువులో వేసిన నిర్మాణ వ్యర్థాలను తొలగిం చడంతో పాటు అదనంగా 4 మీటర్ల లోతులో పూడికతీత పనులను చేపట్టారు. దీంతో ఆ ప్రాంత ంలో జలకళ సంతరించుకుంది. బోటు షికారు ఏర్పాట్ల కోసం సన్నాహాలు చేస్తున్నారు. మరో ట్యాంక్‌బండ్ తరహాలో మారుస్తున్నారు. అదే మన కూకట్‌పల్లి నల్లచెరువు. సవాళ్లు అధికమించి : హైడ్రా ఏర్పాటు చేసిన తర్వాత తొలి విజయం అంబర్‌పేట బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ. పూర్తిగా అదృశ్యం అయిన బతుకమ్మకుంటను హైడ్రాతో మొత్తానికి తిరిగి రప్పించారు. రెండోది కూకట్‌పల్లిలోని నల్లచెరువు. దీన్ని అద్భుతంగా, అందంగా ఆధునికీకరించారు. త్వరలోనే ఇది పర్యా టక మారనుంది. నగరంలో మొత్తం 13 చెరువుల అభివృద్ధి హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతోంది.

# ఆ ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల

**హైదరాబాద్ :** మూసీ నది ప్రక్షాళనకు తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ నగర శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కుఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 375 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగే అవకా శాలు మెరుగయ్యాయి. ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లోని అనధికారిక నిర్మాణాలను తొలగించి, నదిలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా.. నదికి అందాన్ని తీసుకరావడానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,100 కోట్ల రుణానికి ఆమోదం లభించడం ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూర్చింది. నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు.. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు, వాకింగ్ పాత్‌లు, పార్కులు, పచ్చని ప్రదేశాలు



ఏర్పాటు చేయనున్నారు. మూసీ నీటిలో కలిసే మలినాలు, వరద నీటిని వేరు చేయడానికి ఇంటర్‌సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని ద్వారా నది శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచే అవకాశం ఉంది. రాష్ట్ర అభివృద్ధిలో మూసీ ప్రక్షాళన కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందుతుందని ఆయన అన్నారు. మూసీ శుభ్రతతో నగర వాతావరణం మెరుగవడమే కాకుండా.. పర్యాటక రంగానికి కూడా ఇది కొత్త అవకాశాలను తెచ్చిపెడుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పర్యావరణ నిపుణులు కూడా ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే ఈ శుభ్రత, సుందరీకరణ కార్యక్రమం ద్వారా ప్రజలకు విశ్రాంతి, వినోదం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేలా మారుతుందని వారు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. భవిష్యత్తులో మూసీ హైదరాబాదుకు ఒక ప్రతీకగా నిలుస్తుందని నిపుణుల వేస్తున్నారు. వీటితో పాటు.. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# ఆదివారం హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :** ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసులు తెలిపారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు అమల్లో ఉండనున్నాయి. హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ కార్యక్రమం కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు తెలిపారు. పీపుల్స్ ప్లాజా,



పీవీఎన్ఆర్ మార్గ్ దగ్గర రన్ ప్రారంభం కానుంది. ఖైరతాబాద్, పంజాగుట్ట, కేబీఆర్ పార్కు, జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వరకు మారథాన్ కొనసాగనుంది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్, నెక్లెస్ రోటరీ, పంజాగుట్ట, రాజ్ భవన్ రోడ్డు, జూబ్లీహిల్స్, రోడ్డు నంబర్ 45 వద్ద ట్రాఫిక్ మళ్లించనున్నారు. పంజాగుట్ట, లిబర్టీ, ముషీరాబాద్, రాణిగంజ్, శ్రీనగర్ కాలనీ నుంచి వచ్చే వాహనాలను దారి మళ్లించనున్నారు. దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626కు కాల్ చేయొచ్చని పోలీసులు సూచించారు.

# హైడ్రా భవిష్యత్ ప్రణాళిక ఒకటి రెండేళ్లకు పరిమితం కాదన్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భూముల క్రయ విక్రయాల విషయంలో ఇప్పుడు హైడ్రా పేరు తప్పనిసరిగా వినిపిస్తోంది. ఒక స్థలం, ఫ్లాట్ లేదా భవనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా.. "హైడ్రా అప్రూవల్ ఉందా?" అనే ప్రశ్నను కొనుగోలు దారులు తప్పనిసరిగా అడుగుతున్నారు. దీని ద్వారా హైడ్రా ప్రభావం ఎంత విస్తృతమైందో అర్థమవుతుంది. అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాకుండా, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "హైడ్రా ఒక తాత్కాలిక చర్య కాదు.. ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల వరకు ఉండి వెళ్లిపోయేది కాదని స్పష్టం చేశారు. దాదాపు వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో కొందరు ఆక్రమణలు చేసేందుకు ప్రయత్నించారు. వాటిని



సాంకేతిక ఆధారాలతో గుర్తించి ఎఫ్‌టీఎల్ సరిహద్దులు ఖరారు చేస్తున్నాం" అని తెలిపారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్న నేపథ్యంలో ఆక్రమణలు పెరుగుతున్నా.. హైడ్రా వాటిని అడ్డుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నాలాలను కూడా అధికారికంగా నోటిఫై చేయడం ప్రారంభమైందని కమిషనర్ వివరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా ప్రజల భద్రత, ప్రభుత్వ భూముల రక్షణే హైడ్రా ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ఈ ఏడాదిలో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. గత ఏడాది కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ హైడ్రా వెనక్కి తగ్గలేదని.. కూకట్‌పల్లి నల్ల చెరువు పునరుద్ధరణ దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. నగరంలో వరదల సమస్య తగ్గించడంలో.. పర్యావరణాన్ని కాపాడడంలో, ప్రజలలో నమ్మకం పెంపొందించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైంది. ఈ ఏడాది బతుకమ్మ వేడుకలను బతుకమ్మ కుంటలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాలను ఇటీవల కమిషనర్ సందర్శించారు. చుట్టూ గ్రీనరీ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా'
# ప్రధాని మోదీకి సంజయ్ రౌత్ ఘాటు లేఖ



**న్యూఢిల్లీ :** ఆసియా కప్‌లో భాగంగా భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన ఒక లేఖ రాశారు.'పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు.ప్రధాన మంత్రి, హెూంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ మహారాష్ట్రలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు.కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) తీవ్రంగా ఖండిస్తోందని రౌత్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌ల వెనుక భారీ ఎత్తున బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం జరుగుతోందని, ఇందులో చాలామంది బీజేపీ సభ్యుల ప్రమేయం కూడా ఉందని రౌత్ ఆరోపించారు. 'గుజరాత్‌కు చెందిన ప్రముఖ వ్యక్తి జై షా ప్రస్తుతం క్రికెట్ వ్యవహారాలను నడిపిస్తున్నారు. దీని వెనుక బీజేపీకి ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా..?' అని ఆయన క్వశ్చన్ చేశారు. 'ఒకప్పుడు రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు అని మీరే అన్నారు. మరి ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా..?' అని ప్రశ్నించారు.'పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థే. ఆ దాడి 26 మంది మహిళల నుదుటి సిందూరాన్ని చెరిపేసింది. ఆ తల్లులు, సోదరీమణుల ఆవేదనను మీరు పరిగణనలోకి తీసుకున్నారా..?' అని రౌత్ తన లేఖలో ప్రధానికి ప్రశ్న వేశారు.

# 2035 నాటికి ఇండియాకు సొంత స్పేస్ స్టేషన్



**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ప్రసంగిస్తూ.. భారత అంతరిక్ష సంస్థ భవిష్యత్తులో చేపట్టనున్న మిషన్లకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. ఈ ప్లాన్ ప్రకారం 2035 నాటికి భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా 2028 నాటికి మొదటి మాడ్యూల్‌ను ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, నెక్స్ట్ జనరేషన్ లాంచర్ ప్రధాని మోదీ ఆమోదం తెలిపారని.. 2040 నాటికి భారతదేశం చంద్రునిపై అడుగుపెడుతుందని ఆయన అన్నారుభారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రుడిపై వ్యోమగామిని దించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2040 నాటికి ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా భారత్ స్పేస్ టెక్నాలజీలో అభివృద్ధి సాధిస్తుందని ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర దిశానిర్దేశం, దార్శనికతతో ఇస్రో చంద్రయాన్–4 మిషన్‌తో పాటు వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను చేపట్టిందని వెల్లడించారు. 2035 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ 2040 నాటికి, చంద్రునిపై భారత వ్యోమగామిని దింపడమే లక్ష్యంగా ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని అన్నారు. 2040 నాటికి మన దేశపు వ్యోమగామిని చంద్రునిపై పర్యటింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇస్రో చైర్మన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో గగన్‌యాన్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని ఆయన వివరించారు. ప్రస్తుతం వారు బెంగళూరులోని శిక్షణ కేంద్రంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ పొందుతున్నారని వెల్లడించారు. తొలిసారిగా భారత వ్యోమగాములు భూమికి దగ్గర కక్ష్యలో ప్రయాణించి, మూడు రోజుల తర్వాత భూమిపైకి తిరిగి వస్తారని చెప్పారు. ఇక రానున్న కాలంలో శుక్రగ్రహ కక్ష్యలోకి ఉపగ్రహాన్ని పంపించడంపైనా, అంగారకుడిపై ల్యాండర్‌ను దించేందుకు చర్యలు ప్రారంభించినట్టు చెప్పారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్ర అరెస్టు

**- దాడుల్లో 12 కోట్ల నగదు, బంగారం-వెండి స్వాధీనం**



**కర్ణాటక :** కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.) అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యే వీరేంద్రను అరెస్టు చేశారు. శుక్రవారం, వీరేంద్రకు చెందిన అనేక ప్రదేశాలపై ఏకకాలంలో ఈడీ దాడులు చేసింది. ఈ సందర్భంగా 12 కోట్లకు పైగా నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఒక కోటి కంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారుబెంగళూరులోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ఆగస్టు 22, 23 తేదీలలో దేశవ్యాప్తంగా ఒక పెద్ద ఆపరేషన్‌లో అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్‌ను ఛేదించింది. ఈ కేసు కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఎమ్మెల్యే కెసి వీరేంద్ర, అతని సన్నిహితులకు సంబంధించినది.ఈ దాడిలో 12 కోట్లకు పైగా నగదు స్వాధీనంఈ వ్యక్తులతో శత్రుత్వం ఖరీదైనది.. విరోధం పెంచుకోవద్దన్న చాణక్యగ్యాంగ్‌టక్, చిత్రదుర్గ, బెంగళూరు, హుబ్లి, జోధ్‌పూర్, ముంబై, గోవా సహా 31 ప్రదేశాలలో ఈడీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయని వర్గాలు తెలిపాయి. గోవాలో కూడా పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ 7 క్యాసినో , బిగ్ డాడీ క్యాసినో అనే ఐదు పెద్ద క్యాసినోలలో ఈడీ సోదాలు నిర్వహించింది.ఈ దాడిలో ఈడీ దాదాపు రూ.12 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. అందులో రూ.1 కోటి విదేశీ కరెన్సీ ఉంది. అంతేకాదు రూ.6 కోట్ల విలువైన బంగారం, 10 కిలోల వెండి, నాలుగు లగ్జరీ కార్లు ఉన్నాయి. వీటితో పాటు, 17 బ్యాంకు ఖాతాలు, 2 లాకర్లను కూడా స్తంభింపజేసింది.బెట్టింగ్ సైట్ల ద్వారా సంపాదించిన డబ్బుఎమ్మెల్యే వీరేంద్ర కింగ్567, రాజా567 వంటి అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లను నడుపుతున్నాడని దర్యాప్తులో తేలింది. అతని సోదరుడు కె.సి. తిప్పస్వామి దుబాయ్ నుంచి డైమండ్ సాఫ్టెక్, టీఆర్ఎస్ టెక్నాలజీస్, ప్రైమ్ 9 టెక్నాలజీస్ అనే మూడు కంపెనీల ద్వారా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. మరో సోదరుడు కె.సి. నాగరాజ్ , అతని కుమారుడు పృథ్వీ ఎన్. రాజ్ కూడా ఈ పనిలో పాలుపంచుకున్నట్లు చెబుతున్నారు.గ్యాంగ్‌టక్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్టుఈ దాడుల సమయంలో అధికారులు అనేక ముఖ్యమైన పత్రాలు, ఆధారాలను కూడా కనుగొంది. దీని ప్రకారం అక్రమ ఆదాయాన్ని వేర్వేరు విధాలుగా వైట్ మనీగా చూపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని స్పష్టమైంది. సమాచారం ప్రకారం ఇటీవల వీరేంద్ర తన సహచరులతో కలిసి గ్యాంగ్‌టక్‌కు వెళ్లాడు. అక్కడ వారు ఒక ల్యాండ్ క్యాసినోను లీజుకు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సమయంలో సిబ్బంది అతన్ని గ్యాంగ్‌టక్ లో అరెస్టు చేసింది. శనివారం స్థానిక కోర్టులో హాజరుపరిచిన తర్వాత.. %జుణ% అధికారులు వీరెంద్రని బెంగళూరు కోర్టుకు తీసుకెళ్లడానికి ట్రాన్సిట్ రిమాండ్‌ను పొందింది.

# ప్రధానిపై సోషల్ మీడియాలో కామెంట్స్
# తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్ర పోలీసుల కేసు



**బిహార్:** మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196 (వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం), సెక్షన్ (పరువుకు భంగం కలిగించడం), 352 (శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం), సెక్షన్ 353 కింద కేసు నమోదు చేశారు.ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# ట్రంప్ దెబ్బకు అమెరికాకు భారీగా తగ్గిన వలసలు



**అమెరికా :** అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా వలసలు భారీగా పడిపోయాయి. 1960ల తరువాత తొలిసారిగా అమెరికాలో వలసదారుల సంఖ్య ఏకంగా 1.5 మిలియన్‌ల మేర తగ్గింది. ప్యూ రీసెర్చ్ సెంటర్ ఈ విషయాన్ని వెల్లడించింది. వలసదారుల తగ్గుదల కారణంగా అమెరికా ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడొచ్చని అంచనా వేసింది.గురువారం విడుదలైన ఈ అధ్యయనం ప్రకారం, అమెరికాలో జనవరి–జూన్ మధ్యకాలంలో వలసదారుల సంఖ్య ఏకంగా 1.5 మిలియన్‌ల మేర పడిపోయింది. ఫలితంగా మొత్తం వలసదారుల సంఖ్య 53.3 మిలియన్‌ల నుంచి 51.9 మిలియన్‌లకు చేరుకుంది. ఇది నాటకీయ మార్పు అని ప్యూ రీసెర్చ్ సెంటర్ సీనియర్ అధికారి జెఫ్రీ పాసెల్ మీడియాతో వ్యాఖ్యానించారు. ఇది లేబర్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోందని అన్నారు. వలసలకు అడ్డుకట్ట పడటంతో అమెరికాలో కార్మికుల సంఖ్య సుమారు 7.5 లక్షల మేర తగ్గిందని చెప్పారు.'ఉద్యోగం, ఉపాధి పొందే వయసులో ఉన్న అమెరికన్ల సంఖ్య పెరగట్లేదు. ఈ నేపథ్యంలో కార్మికుల సంఖ్య పెరగాలంటే వలసలను అనుమతించడం ఒక్కటే మార్గం. దేశంలో పని చేసే వారి సంఖ్య పెరగకపోతే ఆర్థికంగా కష్టమే' అని అన్నారు. వలసదారుల సంఖ్య ఈ స్థాయిలో తగ్గడం మునుపెన్నడూ చూడలేదని కూడా పేర్కొన్నారు. ట్రంప్ చర్యల కారణంగా అక్రమ వలసలు కూడా తగ్గాయని అన్నారు. 2023లో 14 మిలియన్‌లుగా ఉన్న అక్రమ వలసలు ఆ తరువాత క్రమంగా తగ్గడం ప్రారంభించాయని తెలిపారు. ట్రంప్ సర్కారు భారీ స్థాయిలో డిపోర్టేషన్‌లు చేపడుతుండటమే ఇందుకు కారణమని తెలిపారు.వలసలు తగ్గినప్పటికీ వలసదారుల సంఖ్యా పరంగా అమెరికా ఇప్పటికీ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. అయితే, దేశ జనాభాలో వలసదారుల వాటా అత్యధికంగా ఉన్న దేశాల్లో కెనడా, యూఏఈ టాప్‌లో ఉన్నాయని చెప్పారు. అమెరికా జనాభాలో వలసదారుల వాటా జనవరిలో 15.8 శాతంగా ఉందని అన్నారు. కానీ జూన్ నాటికి ఇది 15.4 శాతానికి పడిపోయిందని చెప్పారు. ఒకప్పుడు మెక్సికో, సెంట్రల్ అమెరికా నుంచి యూఎస్‌ఏకు వలసలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం దక్షిణ అమెరికా దేశాల నుంచి వలసలు పెరిగాయని కూడా జెఫ్రీ పేర్కొన్నారు. వలసదారుల సంఖ్యా పరంగా కాలిఫోర్నియా, టెక్సాస్ ముందు వరుసలో ఉన్నాయని చెప్పారు.

# అదానీ లాజిస్టిక్స్ పార్క్‌కు శంకుస్థాపన చేసిన కేరళ సీఎం



**కొచ్చి:** అదానీ గ్రూపుకు చెందిన లాజిస్టిక్స్ పార్క్‌ను కేరళలోని కలమసారేలో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్( శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో అదానీ లాజిస్టిక్స్ పార్క్ కీలక మైలురాయి అవుతుందని అధికారులు చెప్పారు. ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. సుమారు 70 ఎరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. తొలి పెట్టుబడిగా సుమారు 600 కోట్లు ఖర్చు చేయనున్నారు. సుమారు 13 లక్షల చదరపు గజాల విస్తీర్ణంలో పార్క్‌ను ఏర్పాటు చేస్తారు. కొత్త టెక్నాలజీకి అనుగుణంగా సమగ్రమైన రీతిలో లాజిస్టిక్స్ సౌకర్యాలు ఉంటాయి.

# భారత్ కీలక నిర్ణయం ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత



**న్యూఢిల్లీ:** భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యం లో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది. ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్సైన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం వెల్లడించింది.కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్ల వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

# భారత్-పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం వ్యాఖ్యలు.

**. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ మంత్రి**



**ఢిల్లీ:** భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే నెలలో భారత్–పాక్ మధ్య నాలుగు రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చిందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. 'పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970 నుంచి అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది' అని జైశంకర్ అన్నారు.భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా–పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జైశంకర్ దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు.

# ధర్మస్థలి కేసు పది రోజుల కస్టడీలోకి విజిల్‌బ్లోయర్



**బెంగుళూరు :** ధర్మస్థలి సామూహిక ఖననాలకు చెందిన కేసులో ఫిర్యాదు ఇచ్చిన విజిల్‌బ్లోయర్ వ్యక్తిని ఇవాళ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసును బయటపెట్టిన వ్యక్తిని సిట్ బృందం పది రోజుల కస్టడీలోకి తీసుకున్నది. బెల్తంగడీ కోర్టులో అతన్ని ఇవాళ హాజరుపరిచారు. పది రోజుల కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఫిర్యాదుదారుడు రాసిన లేఖ ప్రకారం 18 పాయింట్లలో.. 17 ప్రదేశాల్లో సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు.గత రెండు దశాబ్దాల్లో వందల సంఖ్యలో రేప్, మర్డర్ ఘటనలు జరిగాయని, హత్యకు గురైన వారిని ఖననం చేసినట్లు ఆ ఫిర్యాదుదారుడు పేర్కొనడంతో ఆ కేసు సంచలనంగా మారింది. అయితే చివరకు ఓ కళేబరం దొరికినా.. అది తాను పూడ్చిపెట్టిన వ్యక్తిది కాదు అని అతను చెప్పాడు. పొంతన లేని సమాధానాలు చెప్పిన ఆ ఫిర్యాదుదారుడిని ఇవాళ పోలీసులు అరెస్టు చేశారు.

TO-DAY TELANGANA తెలంగాణ

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శత్రువు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం



జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమని చెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

**బెంగళూరు,ఆగస్ట్23:** ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుం డటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**● ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు**



**ముంబై,ఆగస్ట్23:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహా రాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలా ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటి ంచింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ.. నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపు తారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్



**మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు**

**న్యూఢిల్లీ :**బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

TO-DAY TELANGANA తెలంగాణ

# మెలోడీ కోసం మైసూరుకి?



ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎన్నో అంచనాలు పెట్టుకుని శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తే అది కాస్తా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో తన ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాగా వస్తోన్న పెద్ది పైనే పెట్టుకున్నారు చరణ్. సుకుమార్ శిష్యుడు, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన ఈ పెద్ది సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే భారీ అంచనాలను ఏర్పరచుకుంది. పెద్దితో బుచ్చిబాబు భారీ ప్లాన్ విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం చరణ్ చాలా కష్టపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ది కోసం మేకోవర్ అవుతున్నారు చరణ్. సినిమాపై ఉన్న అంచనాలను ఏ మాత్రం తీసిపోకుండా ఈ సినిమాను రూపొందిస్తున్న బుచ్చిబాబు, ఈ మూవీతో నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ను అందుకోవాలని ప్లాన్ చేశారు. పెద్ది ఫస్ట్ షాట్ కు సూపర్ రెస్పాన్స్ ఆల్రెడీ పెద్ది నుంచి ఫస్ట్ షాట్ రూపంలో ఓ చిన్న గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా దానికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ప్రముఖులు ఎంతో గొప్పగా చెప్పారు. ఒక్క సిట్టింగ్ లోనే తాను సినిమాను ఓకే చేశానని కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్‌కుమార్ చెప్పగా, పెద్ది కథ తననెంతో ఎగ్జైట్ చేసిందని, ఆ ఎగ్జైట్మెంటే తనను ఈ సినిమా చేసేలా చేస్తుందని ఏఆర్ రెహమాన్ చెప్పారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. పెద్ది సినిమాలోని ఓ సాంగ్ ను మేకర్స్ మైసూరులో ప్లాన్ చేస్తున్నారని, ఆగస్ట్ 26 లేదా 27 నుంచి ఆ సాంగ్ ను తెరకెక్కించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ సాంగ్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ పై తెరకెక్కించనున్నారట. వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో పెద్దిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు బుచ్చిబాబు

# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



%ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



# రిజల్ట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు

: కొంతమందికి ఎంత కష్టపడినా అవకాశాలు, సక్సెస్ అనేవి దరిచేరవు. కానీ కొంతమందికి మాత్రం కంటెంట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు వస్తుంటాయి. అలాంటి వారిలో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా ఒకరు. మా నగరం సినిమాతో డైరెక్టర్ గా సక్సెస్ అయిన లోకేష్, కార్తీతో ఖైదీ సినిమా చేసి విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్నారు. ఖైదీతో మంచి సక్సెస్ ఖైదీ సక్సెస్ చూసి ఏకంగా దళపతి విజయ్‌నే లోకేష్‌కు ఛాన్స్ ఇచ్చారు. విజయ్ తో మాస్టర్ సినిమా చేసి యావరేజ్ అనిపించుకున్న లోకేష్, ఈ సారి ఇంకాస్త పెద్ద ఛాన్సును కమల్ హాసన్ రూపంలో అందుకున్నారు. కమల్ తో లోకేష్ చేసిన విక్రమ్ సినిమా చాలా భారీ సక్సెస్ అవడంతో మరోసారి లోకేష్ ను నమ్మి విజయ్ అవకాశమిచ్చారు. ఈ సారి విజయ్ హీరోగా లియో సినిమా చేశారు లోకేష్. అంచనాలను కూల్చేసిన కూలీ భారీ అంచనాలతో వచ్చిన లియో కూడా మాస్టర్ లాగానే అనుకున్న స్థాయి కంటెంట్ ను అందించలేకపోయింది. అయినప్పటికీ లోకేష్ కు ఛాన్సులకేమీ కొదువలేదు. ఈ సారి ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ ను లైన్ లో పెట్టి భారీ స్టార్ క్యాస్టింగ్ తో కూలీ సినిమా చేశారు. రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్న ఈ సినిమా కూడా రిలీజయ్యాక బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. కూలీ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినప్పటికీ, ఆ సినిమాతో లోకేష్ పలు విమర్శలకు గురవుతున్నప్పటికీ ఆయన వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే కమల్ హాసన్, రజినీకాంత్ ఇద్దరితో ఓ మల్టీస్టారర్ ను ప్లాన్ చేస్తున్నారు లోకేష్. దాంతో పాటూ కార్తీతో ఖైదీ2 ఉండనే ఉంది. సూర్యతో రోలెక్స్ మరియు కమల్ హాసన్ తో విక్రమ్2, ఇవి కాకుండా బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ ను కూడా లోకేష్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇవి కాకుండా ఇండియన్ సినిమాలోని పలువురు స్టార్ హీరోలతో లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారని, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా లోకేష్ కు భారీ మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చిందని అంటున్నారు. ఏదేమైనా గత రెండు సినిమాలుగా కంటెంట్ పరంగా చెప్పుకోదగ్గ సక్సెస్ లేకపోయినా స్టార్ హీరోలు మాత్రం లోకేష్ కు ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. మరి లోకేష్ అంతగా ఏం చెప్పి హీరోలను ఒప్పిస్తున్నారనేది తెలీదు.



# అనుష్క.. భలే ఛాన్సులే

తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో ర్షావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బ్బాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు.



# బ్యూటీఫుల్ లవ్ సాంగ్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు మంచి అంచనాలు సృష్టించాయి. శుక్రవారం మేకర్స్ ఈ సిని మా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరాని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు.శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ని అద్భుతంగా చూపించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ గాత్రాలు సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఈ పాటలో హీరో, హీరోయిన్‌లు నారా రోహిత్, వృతి వాఘాని అలరించారు. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోం ది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.